## టిడిఆర్ బాండ్ల స్థలాలను పరిశీలించిన కమిషనర్

తిరుపతి కార్పొరేషన్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త



టిడిఆర్ బాండ్లు మంజూరు చేయనున్న స్థలాలను క్షేత్రస్థాయిలో సోమవారం సాయంత్రం నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య పట్టణ ప్రణాళిక విభాగం అధికారులతో కలసి పరిశీలించారు. మాస్టర్ ప్లాన్ రోడ్లలో స్థలాను కోల్పోయిన సుమారు ఎనిమిది మంది స్థలాలకు సంబంధించిన పత్రాలతో పాటు స్థలాలను పరిశీలించారు. లీలా మహల్ కూడలి, జబ్బార్ లే ఔట్, ఉపాధ్యాయ నగర్, చింతలచేను వద్ద గల వంద అడుగుల మాస్టర్ ప్లాన్ రోడ్డు, సత్యనారాయణ పురం స్థలాలను ప్రాంతాలలో పరిశీలన చేశారు. అలాగే రెండు భవనాల నిర్మాణ అనుమతులను, ప్లాన్ పరిశీలించారు. కమిషనర్ వెంట డీసీపీ ఖాన్, ఏసిపి మూర్తి, టిపిఎస్ వంశీ, తదితరులు ఉన్నారు.

# తిరుపతి - చిత్తూరు

తెలుగు జాతీయ దినపత్రిక వార్త





## 6న చక్రత్తాళ్వార్‌కు చక్రస్నానం

తిరుమల, సెప్టెంబర్ 1 ప్రభాతవార్తప్రతినిధి:

అనంతపద్మనాభ జయంతి సందర్భంగా 6వతేదీ శనివారం ఉదయం తిరుమల పుష్కరిణిలో చక్రత్తాళ్వార్‌కు చక్రస్నానం జరగనుంది. ఆలయ అర్చకులు వేదోక్తంగా శనివారం రోజు ఉదయం 6గంటలకు ముందే ఆలయం నుండి చక్రత్తాళ్వార్‌ను పల్లకీలో మాఢవీధుల్లో ఊరేగింపుగా తీసుకువచ్చి పవిత్రమైన పుష్కరిణిలో శాస్త్రోక్తంగా ఈ కార్యక్రమం జరుపనున్నారు. ప్రతి ఏటా బాద్రపదచతుర్ధశిరోజు అనంతపద్మనాభస్వామి జయంతిన చక్రస్నానం నిర్వహించడం సాంప్రదాయం. సాధారణంగా ఏటా మూడసార్లు చక్రస్నానమహోత్సవం జరుగుతుంది. వైకుంఠద్వాదశిన, బ్రహ్మోత్సవాలు చివరిరోజు, అనంతపద్మనాభజయంతిరోజు



### బుట్టారెడ్డి చెక్‌డ్యామ్‌లో కలుస్తున్న

# రసాయన జలాలు

### రైతుల ఆందోళన ..
### సమీప ఫ్యాక్టరీ నుంచి దుర్గంధం..వ్యర్థాలు !!



చెరువులో రసాయన జలాలు కలవడంతో నీరు రంగు మారిన దృశ్యం

శాంతిపురం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

మండలంలోని రెడ్డివారిపల్లి గ్రామ సమీపంలో ఉన్న ఓ ఫ్యాక్టరీ నుంచి రసాయన జలాలు సమీపంలో ఉన్న బుట్టారెడ్డి నీటి చెక్‌డ్యామ్‌లో కలుస్తుండడంతో రైతులు ఆ ందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల చెక్ డ్యామ్‌లో కొంతభాగం ఫ్యాక్టరీ నిర్వాహకులు పగలగొట్టారని స్థానికులు పేర్కొంటున్నారు. దీంతో రసాయన జలాలు చెక్‌డ్యామ్, చెరువుకు దుర్గ ంధం వెదజల్లుతూ వెళ్తోందని ప్రజలు, రైతులు పేర్కొంటున్నారు. ఈ నీరుభూమిలో ఇంకితే పరిస్థితి దారుణంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ ప్రాంతంలోనే గొర్రెలు, పశువులు మేత కోసం వస్తుంటాయని ఈ కలుషిత జలాలు తాగితే అవి మృత్యువాత పడడ ం ఖాయమని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఫ్యాక్టరీ నిర్వాహకులు రసాయన జలాలను మళ్లించాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఆ ందోళన చేపడ్తామని హెచ్చరించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ విషయంగా స్పందించి చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. కాగా కొంతమంది విలేకరులు ఫ్యాక్టరీ వద్దకు చేరుకుని వారితో మాట్లాడే యత్నం చేయగా సెక్యూరిటీ సిబ్బంది లోపలికి అనుమతించలేదు. వారే ఫోన్ ద్వారా విలేకరులతో మాట్లాడించారు. ఈ విషయంను యజమానులకు తెలియజేస్తామని ఒక్కమాటలో దాటేశారు. అధికారులు స్పందించాల్సి ఉంది.

# వృషభవాహనంపై ఏకదంతుడు



కాణిపాకం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:

కాణిపాకం దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం రాత్రి సిద్ధిబుద్ధి సమేతుడైన గణనాధుడు వృషభవాహనంపై కాణిపాకం గ్రామ పురవీధుల్లో ఊరేగుతూ భక్తులను అభయ హస్తం అందించారు. బ్రహ్మోత్సవాల నవరాత్రి ఉత్సవాలలో భాగంగా స్వామివారికి ఉదయం చిలుకవాహనసేవ, రాత్రి వృషభవాహనసేవ అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. రాత్రి జరిగిన కార్యక్రమానికి కాణిపాకం, సంతపల్లె, మారేడుపల్లె, ముదిగోళం, చితూ_రు శాలివాహన వంశస్థులు ఉభయదారులుగా వ్యవహరించారు. ఈమేరకు ఉభయదారులు ఉదయం వరుస ఉభయం తీసుకురాగా అర్చకస్వాములు స్వామివారి ఉత్సవమూర్తులకు ఆలయ అలంకార మండపంలో ప్రత్యేక అభిషేకాలను నిర్వహించి దేదీప్యమానంగా అలంకరించి ధూపదీప నైవేద్యాలను సమర్పించారు. అలాగే రాత్రి అలంకరించి వేదపండితుల మంత్రోచ్చారణ నడుమ ప్రత్యేకపూజలు అందుకున్న అనంతరం రంగురంగుల విద్యుత్ దీపాలు, వివిధరకాల పుష్పాలతో సుందరంగా అలంకరించిన వృషభవాహనంపై వుంచి మంగళవాయిద్యాలు, కోలాటాలు, వంటి సాంస్కృతిక ప్రదర్శనల నడుమ గ్రామపురవీధుల గుండా ఘనంగా ఊరేగించారు. ఈసందర్భంగా భక్తులకు నారికేళ కర్పూరహారతులతో భక్తులు స్వామివారికి మొక్కులు తీర్చుకున్నారు. ఈకార్యక్రమంలో ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్, ఆలయ ప్రధాన అర్చకులు సోమశేఖర్ గురుకుల్,డిప్యూటీ ఈఓ సాగర్‌బాబు, ఏఈఓ రవీంద్రబాబు, ఆలయ సూపరెండెంట్‌లు వాసు,కోడండపాణి,టెంపుల్ ఇన్స్ పెక్టర్‌లు బాలాజినాయుడు, చిట్టిబాబు లతో పాటు ఉత్సవ ఉభయదారులు పాల్గొన్నారు.



## కాణిపాకంలో వైభవంగా రథ ప్రతిష్ట

కాణిపాకం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:

కాణిపాకం దేవస్థానంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలో భాగంగా సోమవారం రథ ప్రతిష్టను ఘనంగా నిర్వహించారు. బుధవారం స్వామివారికి రథోత్సవం జరుగనుంది. ఈమేరకు మూడురోజులు ముందుగా స్వామివారు ఊరేగే రథంకు రథ ప్రతిష్ట నిర్వహించడం ఆనవాయితీ. ఆలయం వద్ద భద్రపరచిన రథంను బయటకు తీసి వేదపండితుల మంత్రోచ్చారణ నడుమ అర్చక స్వాములు శాస్త్రోక్తంగా రథ ప్రతిష్ట చేశారు. ముక్కోటి దేవతలను ఆవాహనం చేసుకునేందుకు వీలుగా ఈరథప్రతిష్టను నిర్వహిస్తుంటారు. ఉదయం రథసారధి అయిన బ్రహ్మ, ప్రధాన కలశాలను అలంకార మండపంలో వుంచి, విఘ్నేశ్వరపూజ, పుణ్యాహావాచనం, నూతన కలశాలకు అభిషేకం నిర్వహించారు. అనంతరం మంగళ వాయిద్యాల నడుమ పురవీధుల్లో ఊరేగించి ఆలయం వద్దనున్న రథం వద్దకు తీసుకువచ్చి ప్రతిష్టించి పూజలు చేశారు. రథానికి కుష్మాండబలి ఇచ్చారు. ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్, ఈఈ వెంకట నారాయణ, ఆలయ ప్రధాన అర్చకులు సోమశేఖర్ గురుకుల్,డిప్యూటీ ఈఓ సాగర్‌బాబు, ఏఈఓ రవీంద్రబాబు, ఆలయ సూపరెండెంట్‌లు వాసు,కోడండపాణి,టెంపుల్ ఇన్స్ పెక్టర్‌లు బాలాజినాయుడు, చిట్టిబాబు లతో పాటు ఉత్సవ ఉభయదారులు పాల్గొన్నారు.

# అభివృద్ధే అజెండా!

### ఎమ్మెల్యే నానితో విభేదాలు లేవు...కలసి పనిచేసుకొంటున్నాం
### -పరిధిలో పూర్తిస్థాయిలో అభివృద్ధికి కృషి
### -ఆపరేషన్ 'స్వర్ణ'లో ఆక్రమణలపై కొరఢా - "తుడ" ఛైర్మన్ దివాకర్‌రెడ్డి




తిరుపతి,సెప్టెంబర్ 1ప్రభాతవార్త:

చంద్రగిరి నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయడమే అజెండాగా పెట్టుకుని పనిచేస్తున్నానని, ఎమ్మెల్యే పులివర్తినానికి నా మధ్య ఎలాంటి విభేదాలు లేవని తుడ ఛైర్మన్ సి.దివాకర్‌రెడ్డి స్పష్టం చేశారు. మేము కలసి పనిచేసుకుంటున్నామని వెల్లడించారు. మా మధ్య విభేధాలు సృష్టించేందుకు కుట్రలు చేసినా అలాంటివేమీ ఫలితముండవన్నారు. ప్రభుత్వం నుండి ఎలాంటి నిధులు ఆశించకుండా ,తుడ భూములను వినియోగించుకుని నిధుల సమీకరణకు ప్రయత్నం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. తుడ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన వందరోజుల్లో తాను అనేక సంస్కరణలు చేపట్టానని దివాకర్‌రెడ్డి పేర్కొన్నారు. "స్వర్ణముఖినది" ప్రక్షాళనకు ఆపరేషన్ స్వర్ణ చేపడుతున్నామని ప్రకటించారు. తుడ ఛైర్మన్‌గా వందరోజులు పూర్తిచేసుకున్న సి.దివాకర్‌రెడ్డి సోమవారం ఉదయం తుడ కార్యాలయంలోని ఛాంబర్‌లో మీడియాప్రతినిధులతో సమావేశమయ్యారు. ఇదివరకు తుడ చరిత్రలో ఏ ఛైర్మన్ చేయని సాహసం తాను చేశానని, "ఏ డే విత్ తుడ ఛైర్మన్" కార్యక్రమం చేపట్టి, తుడ పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లో పర్యటించి స్థానిక ఎమ్మెల్యేలు, కూటమి నేతలను కలుపుకుని సమస్యలను గుర్తించడం జరిగిందన్నారు. కొన్నిటికి అక్కడే అనుమతులు మంజూరుచేస్తున్నామన్నారు. తొలిసారిగా శ్రీకాళహస్తిలో విజయవంతంగా ఈ కార్యక్రమం జరిగిందన్నారు. అస్తవ్యస్థ ప్లానింగ్‌తో గత ప్రభుత్వం ప్రారంభించిన తుడ టవర్స్‌ను గాడిలో పెట్టి వచ్చే ఏడాది జూన్‌నాటికి పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. లేఔట్ రెగ్యులైజేషన్ పథకంపై లైసెన్స్‌డ్ టెక్నికల్ సిబ్బందికి అవగాహన నిర్వహించామన్నారు. శెట్టిపల్లి భూములకు పరిష్కారం చూపుతున్నామన్నారు. గత తుడ పాలక మండలి జిరాక్స్‌కాఫీల వద్దనుండి విమాన టిక్కెట్లు, వాహనాలు వినియోగం అంతా కుంభకోణమేనని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. చంద్రగిరి తొండవాడ నుండి శ్రీకాళహస్తి వరకు పవిత్రస్వర్ణముఖిపరిరక్షణకు ఆపరేషన్ స్వర్ణ కోసం కొత్త జిఓ తీసుకువచ్చామన్నారు.ఆపరేషన్ స్వర్ణతో పూర్వవైభవం తీసుకువస్తామని తెలిపారు.

## సంపదను పెంచుకో..దాన్ని ఇతరులతో పంచుకో

### - మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు

పెళ్లకూరు సెప్టెంబర్ 1 ప్రభాత వార్త:

మండలంలో పెళ్లకూరులో ఉన్న చాగణం లలితమ్మ భాస్కరరావు మెమోరియల్ ట్రస్ట్ ను భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు సోమవారం సందర్శించి అక్కడ జరుగుతున్నటు వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలను గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం తల్లిదండ్రులు లేని పేద విద్యార్థులకు ప్రతి విద్యార్థికి రూ.25 వేలు చొప్పున ఉపకార వేతనాలను అందించారు. తరువాత చిన్నపిల్లల పార్కును డి అడిక్షన్ సెంటర్ ను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి వ్యక్తి తన జీవితంలో తన సంపదలో కొంత భాగాన్ని ఇతరులకు దానం చేయడం వల్ల నిజమైన సంతోషం లభిస్తుందని, అటువంటి సంతోషాన్ని మన చాగణం ట్రస్ట్ వ్యవస్థాపకులు గౌరీ శంకర్ అనుభవిస్తున్నాడు అన్నారు. చాగణం ట్రస్ట్ ద్వారా గౌరీ శంకర్ చేస్తున్నటువంటి సేవా కార్యక్రమాల ద్వారా అనేక మంది లబ్ధి పొందడం చాలా ఆనందంగా ఉందన్నారు. " సంపదను పెంచుకో దాన్ని ఇతరులతో పంచుకో " అనే విధానాన్ని ప్రతి ఒక్కరూ పాటిం చాలన్నారు. తర్వాత ప్రస్తుత ప్రభుత్వాలు అమలు చేస్తున్న ఉచిత పథకాలను గురించి ఉటంకిస్తూ ఇప్పటి ప్రభుత్వాలు ఒకరిపై ఒకరు పోటీ పడుతూ ఉచిత పథకాలను ప్రజలకు అందించడం ద్వారా రాష్ట్రం వినాశనానికి దారితీస్తుందన్నారు. ఉచిత పథకాలకు బదులు విద్య, వైద్యంను ఉచితంగా ప్రజలకు అందిస్తే ఎంతో మేలు జరుగుతుందన్నారు. అనంతరం ట్రస్ట్ అధినేత సేవా రత్న చాగణం గౌరీ శంకర్ మాట్లాడుతూ మా తల్లిదండ్రుల పేరు మీద చేస్తున్నటువంటి ఈ సేవా కార్యక్రమాలను నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తానని అన్నారు. సూళ్లూరుపేట నియోజకవర్గ శాసన సభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ నియోజకవర్గ ఇన్చార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం స్వర్ణభారత్ ట్రస్ట్ దీప వెంకట్ సీఈవో సీతారామ నాయుడు ఏవో కృష్ణ ట్రస్ట్ సేవకులు పాల్గొన్నారు

## సాయుధ దళాలకు ఘనంగా వీడ్కోలు

చిత్తూరు, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:



శాంతి, ఐక్యత, సోదర భావం అనే సందేశంను ముందుకు తీసుకెళ్తూ చిత్తూరు జిల్లా నుండి కర్నాటక రాష్ట్రానికి తమ ప్రయాణంను కొనసాగిస్తున్నామని సాయుధ దళాల కన్వీనర్ రాహుల్ పాటిల్ పేర్కొన్నారు. చిత్తూరు బ్యాన్స్ హోటల్ నుండి కర్నాటక రాష్ట్రంకు స్థానిక ట్రైనేషన్, ట్రై సర్వీసెస్, లార్డ్ బుద్ద మోటర్ సైకిల్ యాత్రను చిత్తూరు కాణిపాకం బైపాస్ రోడ్ ఎంట్రీ పాయింట్ బ్యాన్స్ హోటల్ వద్ద యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా రాహుల్ పాటిల్ మాట్లాడుతూ ఏడు రాష్ట్రాలను దాటి వెళ్తున్న అద్భుతమైన అంతర్జాతీయ యాత్రకు చిత్తూరు జిల్లా ఆతిథ్యం ఇవ్వడం గర్వకారణమని పేర్కొన్నారు. ఇది దేశాల మధ్య స్నేహానికి వారధి, మన బౌద్ధ వారసత్వంను గుర్తు చేసుకునే ప్రయాణం, శాంతి స్ఫూర్తిని శక్తితో మోసుకెళ్ళే సాయుధ దళాలకు నివాళి అన్నారు. ఈ యాత్రకు ఘనంగా విడ్కోలు పలికిన వారిలో అడిషనల్ ఎస్పీ రాజశేఖర్‌రాజు, ఆర్డీఓ శ్రీనివాసులు, జిల్లా టూరిజం అధికారి గౌరి, జిల్లా స్పోర్ట్స్ అథారిటీ అధికారి బాలాజీ, జిల్లా సైనిక్ వెల్ఫేర్ అధికారి రాఘవులు, ఇతర సంబంధిత అధికారులు వున్నారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 297 అర్జీలు

చిత్తూరు, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:



కలెక్టరేట్‌లో కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆధ్వర్యంలో సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా నలుమూలల వున్న ప్రజల నుండి సమస్యలపై 297 అర్జీలు అందాయి. ఈ అర్జీలను పరిశీలించిన కలెక్టర్ సుమిత్ కుమార్ క్షేత్ర స్థాయిలో పరిశీలించి అర్జీదారులకు సత్వర న్యాయం చేయాలని ఆదేశించారు.

## ఎర్రచందనం స్మగ్లరుకు ఐదేళ్ల జైలు శిక్ష , జరిమానా

### - తీర్పు వెల్లడించిన ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి

తిరుపతి కార్పొరేషన్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త

ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన స్మగ్లరుకు ఐదేళ్ల జైలు శిక్ష, రూ. 6 లక్షలు జరిమానా విధిస్తూ ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి నరసింహమూర్తి సోమవారం తీర్పు నిచ్చారు. ఆర్ఎస్ఎస్టీఎఫ్ హెడ్ ఎల్. సుబ్బారాయుడు రూపొందించిన ప్రత్యేక కార్యాచరణ మేరకు టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ. శ్రీనివాస్ పర్యవేక్షణలో గతంలో నమోదయ్యి, కోర్టులో విచారణ దశలో ఉన్న కేసుల గురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అలుగూరి అమర నారాయణ ద్వారా పగడ్బందీగా సాక్ష్యాధారాలను నిరూపించి ముద్దాయిలకు శిక్షలు పడే విధంగా ప్రణాళికలు రూపొందించారు. ఇందులో భాగంగా క్రైమ్ నెంబరు 22/2016 కేసులో ఈ ముద్దాయి తిరుపతి జిల్లా పెరుమాళ్ళ పల్లి బీట్ టీఎన్ పాలెం సెక్షన్ పరిధిలో అరెస్టయ్యాడు. ఈ వ్యక్తి తమిళనాడుకు చెందిన అన్బు, కాగా ఇతని నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి ఈ స్మగ్లరుకు ఐదేళ్ల జైలు శిక్షతో పాటు రూ. 6 లక్షల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. తదుపరి కోర్టు ఆదేశాలు మేరకు అతనిని నెల్లూరు సెంట్రల్ జైలులో అప్పగించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్‌లోని శేషాచలం రిజర్వు ఫారెస్టులోని అతి విలువైన సహజ సంపద ఎర్రచందనం చెట్లను నరికి అక్రమ రవాణా చేయడం, అడవిలోకి అక్రమంగా ప్రవేశించే నేరస్తులకు ఇది ఒక హెచ్చరికగా పరిగణించబడుతుందని టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ. శ్రీనివాస్ తెలిపారు. శిక్షలు పడేలా సహకరిస్తున్న కోర్టు సిబ్బందిని ఆయన అభినందించారు.

# బీడీకార్మికుల కాలనీలో బతుకులు ప్రశ్నార్థకం!

## కాలనీకి క్వారీలతో గండం

తొట్టంబేడు,సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి పట్టణానికి సమీపంలో ఉన్న బీడీకార్మికుల కాలనీలో సుమారు వంద కుటుంబాలు 40 సంవత్సరాలుగా జీవిస్తున్నారు.ఇక్కడ లే అవుట్ కాలనీ కాబట్టి ఇక్కడ దేవాలయం,మసీదు,మండల పరిషత్ పాఠశాల,పౌరసరఫరాల గిడ్డంగులను కొత్తగా ఏర్పాటు చేసారు. అయితే ఇక్కడ రాజకీయ పలుకుబడితో ఓ నాయకుడు సర్వే నెంబర్ 157 లో క్వారీ తవ్వకాలకు అనుమతి పొంది అభివృద్ధి చేసుకున్నారు.ఆ సమయంలో ప్రభుత్వ కార్యాలయాలు,గిడ్డంగులు మంచినీటి శుద్ధి,గిరిజన సంక్షేమ వసతి గృహాల్లేదు.క్వారీకి సంబంధించి అభ్యంతరం చేయటంతో క్వారీని నిలిపివేసారు. అయితే ప్రస్తుతం క్వారీ నిర్వాహకులు తిరిగి ప్రారంభించుటకు ఎన్‌ఓసి కొరకు గనుల భూగర్భశాఖల వారికి దరఖాస్తు చేసుకున్నట్లు సమాచారం అని వివరించారు.అలాగే ఇందుకు సంబంధించి తహశీల్దార్‌కు కూడా కాలనీ వాసులు విన్నవించుకున్నారు. గ్రామస్తులు వివరిస్తూ క్వారీ సుమారు 130 మీటర్ల దూరంలో ఉన్నట్లు వివరించారు. ఇక్కడ నివాసాలున్నాయి కాబట్టి క్వారీకి అనుమతించరాదని కోరారు.నిబంధనలకు వ్యతిరేకంగా అక్రమార్జన పరులు ప్రయత్నిస్తూ నిరుపేదల జీవితాలతో చెలగాటమాడటానికి ప్రయత్నిస్తున్నారని వాపోయారు.ఈ మేరకు ధర్నా నిర్వహించిన వారికి వెంకటేష్, ఎస్,ఫజల్, ఏ మునిరాజా,,కే,రాజా, శివశంకర్,పావని, నాగమణి, సుజాత,లలిత తదితరుల పర్యవేక్షణలో ధర్నా జరిపి తహశీల్దార్‌కు వినతి పత్రం అందించారు.




తొట్టంబేడు తహశీల్దార్ కార్యాలయంలో ధర్నా చేస్తున్న దృశ్యం

## రాష్ట్ర బిజేపి నూతన కార్యవర్గ భేటీలో అశోకరాజు

నారాయణవనం, సెప్టెంబరు 1 ప్రభాతవార్త:



ఇటీవల నూతనంగా ఏర్పాటైన రాష్ట్ర భారతీయ జనతా పార్టీ కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండూరు అశోకరాజు బీజేపీ సంస్థాగత కార్యాలయం విజయవాడలో రాష్ట్ర అధ్యక్షులు మాదవ్, పార్లమెంట్ సభ్యులు భూపతిరాజా, శ్రీనివాసవర్మను కలిశారు. రాష్ట్ర బీజేపీ భవిష్యత్ కార్యాచరణ గురించి చర్చించారు. మరొక బీజేపీ ఉపాధ్యక్షులు కోలా ఆనంద్, రాష్ట్ర మహిళా మోర్చ అధ్యక్షురాలు నిషిధరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు అశోకరాజు కలసి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్‌ని, పార్లమెంట్ సభ్యులు శ్రీనివాసవర్మని శాలువలతో సన్మానించారు. అదే విధంగా రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ పార్టీ దశ దిశ నిర్దేశించారు. అలాగే అశోకరాజు, కోలా ఆనంద్,నిషిధరాజును అభినందించారు. అశోకరాజు మాట్లాడుతూ పార్టీ హై కమాండ్ నన్ను రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమించినందుకు వారికి కృతజ్ఞతలు తెలుపుతూ పార్టీ సూచించిన సూచనలను తూచా తప్పకుండా పాటించి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.పార్టీ అధ్యక్షులు మాధవ్, ఎంపీ శ్రీనివాసవర్మ, పార్టీ ఉపాధ్యక్షులు అశోకరాజు, కోలా ఆనంద్, రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు నిషిధరాజు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# రైతుల అభివృద్ధే వ్యవసాయ ఎన్.జి.రంగా వర్సిటీ లక్ష్యం

### వైస్ ఛాన్సలర్ శారదా జయలక్ష్మీ దేవి..

తిరుపతి విద్య, సెప్టెంబర్ 1 ప్రభాత వార్త:

వ్యవసాయ రంగాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకెడం జరుగుతుందని ఆచార్య ఎన్ జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ శారదా జయలక్ష్మీదేవి అన్నారు. సోమవారం ఆమె ఎస్వీ వ్యవసాయ కళాశాలను సందర్శించారు. అనంతరం పలు బ్లాక్లను ప్రారంభించారు.ఈ సందర్భంగా స్వర్ణముఖి అతిథి గృహంలో ఆమె మీడియా సమావేశంలో మాట్లాడుతూ రైతులకు మంచి చేయడం వ్యవసాయ సాగును అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంకు ఏర్పాటు అయ్యిందన్నారు.రైతులకు సాగులో మంచి చేయడానికి వివిధరకాల పరిశోధనలు,కొత్త కొత్త ప్రాజెక్టులను అమలులోకి తీసుకువస్తున్నట్లు తెలిపారు.మారుతున్న కాలానికి తగ్గట్టుగా వ్యవసాయం సాగులో ఆధునికతను అనుసరించేలా చర్యలు తీసుకోవడం,విశ్వవిద్యాలయం ఆధీనంలో నడిచే వ్యవసాయ కళాశాలల అభివృద్ధి.విద్యార్థుల బాగోగులకు కీలక నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందన్నారు.వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆర్థిక స్థితిగతులను ఎప్పటికప్పుడు అంచనాలు వేసుకుంటూ సామాజిక సమీకరణను దృష్టిలో పెట్టుకుని డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్, డీన్ ఆఫ్ అగ్రికల్చర్, డీన్ ఆఫ్ అగ్రి ఇంజనీరింగ్, రిజిస్ట్రార్, డైరెక్టర్ ఆఫ్ ఎక్స్టెన్షన్, డీన్ పోస్టగ్రాడ్యుయేట్ స్టడీస్, డీన్ స్టూడెంట్ అఫైర్స్ వంటి కీలక పదవులను ఆమె నియమించారు. వర్సిటీకి వచ్చే ఆర్థిక వనరులను శాఖాపరంగా నిర్ణయించి వారి ద్వారానే విశ్వ విద్యాలయంలోని పరిశోధన సంస్థలకు, వ్యవసాయ కళాశాలలకు,వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాలలకు,విస్తరణ కేంద్రాలకు నిధులను కేటాయించడం జరుగుతోందన్నారు. రైతుల శ్రేయస్సు కోసం ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వ విశ్వ విద్యాలయము ఏర్పాటై 60 సంవత్సరాలైన సందర్భంగా వజ్రోత్సవాలు నిర్వహించి నూతన విశ్వ విద్యాలయ పరిపాలన భవనము నందు మౌలిక సదుపాయాలు సమకూర్చి అందులో నుండి పరిపాలన చేపట్టడం కొరకు కృషి చేయడం జరుగుతుందన్నారు. ఏఐసిఆర్పి ఆన్ సీడ్స్. ఏఐసిఆర్పి ఆన్ ఉమెన్ ఎంపవర్మెంట్, ఫార్మర్స్ ఫస్ట్ ప్రోగ్రాం వంటి పథకాలను మొదటిసారిగా తీసుకొచ్చినట్లు తెలిపారు. క్వాంటమ్ అల్గోరిమ్స్ ద్వారా పురుగులు, తెగుళ్లను ముందే గుర్తించి దానికి ఫోర్కాక్యాస్టింగ్ మోడల్స్ తయారు చేయడానికి, అలాగే అగ్రి ఇంజనీరింగ్ లో నూతన ఆవిష్కరణకు డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కోసం ప్రతిపాదనలను పంపడం జరిగిందన్నారు.డ్రోన్ టెక్నాలజీ ద్వారా రైతులకు వివిధ పంటలలో క్రిమిసంహారక మందులను పిచికారీ చేయడం కోసం పరిశోధనలు,పంటలలో వున్న వివిధ సమస్యలను గుర్తించుటకు కృషి చేస్తున్నామన్నారు. బాపట్ల,తిరుపతి వ్యవసాయ కళాశాలల్లో బాలికల వసతి గృహ నిర్మాణానికి రూ.3 కోట్లు చొప్పున (ఐసీఏఆర్ నిధులు) విడుదల చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డి డాక్టర్ ఎం వి రమణ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం సహ పరిశోధన సంచాలకులు డాక్టర్ వి సుమతి కళాశాల బోధన,బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



## పేదల మనిషి చంద్రన్న : మాజీ ఎమ్మెల్సీ గౌనివారి

శాంతిపురం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త



దేశంలోని ఏ రాష్ట్రంలో అమలు చేయని రీతిలో సిఎం చంద్రబాబునాయుడు ఏపిలో సంక్షేమ పథకాలుఅ మలు చేస్తూ పేదల మనిషిగా గుర్తింపు పొందారని మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు పేర్కొన్నారు. పేదరిక రహిత సమాజమే లక్ష్యంగా ఆయన ముందుకుసాగుతున్నారన్నారు. రాష్ట్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు విజన్ 2047కు శ్రీకారం చుట్టారన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో 1.74లక్షల వృద్ధాప్య పింఛన్లు అందిస్తున్నారన్నారు. అన్న క్యాంటీన్లతో పేదల కడుపు నింపుతున్నారన్నారు.

## 1.44కోట్లతో నూతన తారురోడ్డు నిర్మాణ పనులు

రామకుప్పం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త



స్థానిక శ్రీ సుబ్రమణ్యస్వామి ఆలయం నుంచి మిట్టపల్లి వరకు 1.44 కోట్లతో నూతనంగా తారు రోడ్డు నిర్మాణ పనులకు సోమవారం టిడిపి మండల అధ్యక్షుడు ఆనందరెడ్డి, మాజీ ఎంపిపి ఆంజనేయరెడ్డి భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈమార్గంలో రోడ్డు సమస్యను ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ దృష్టికి నేతలు తీసుకెళ్లగా ఆయన నిధులు మంజూరు చేయించడంతో పనులు మొదలుపెట్టారు. దీంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నేతలు నరసింహులు, సీతాపతి, పత్ర నారాయణ, విశ్వనాథ్, సలాంసాబ్, రామలింగారెడ్డి, విజయ్‌రెడ్డి, బాలు, అవినాష్, కేశవరెడ్డి, మంజునాథ్ పాల్గొన్నారు.

## కురబ సంఘ అధ్యక్షుడిగా కృష్ణప్ప ఎన్నిక

వి.కోట, సెప్టెంబర్ 1ప్రభాతవార్త



మండల కురబ సంఘం అధ్యక్షుడిగా ఎంసి కృష్ణప్ప ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ ప్రాంగణంలో సోమవారం కురబ కులస్తుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షుడు కృష్ణప్ప మాట్లాడుతూ కురబ కులస్తులకు అండగా ఉంటూ సమస్యల పరిష్కారంకు కృషి చేస్తానన్నారు. బాలకృష్ణ, విశ్వనాథ్, నాగభూషణం, బలరాం, కురబ కులస్తులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో విఆర్ఎ మృతి .. ఆర్థికసాయం

పెద్దపంజాణి, సెప్టెంబర్1 ప్రభాతవార్త



మండలంలోని పెద్దకాప్పల్లి గ్రామ రెవెన్యూ సహాయకుడు తాలారి బుద్ధారెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. ఈయన అంత్యక్రియల నిమిత్తం ప్రభుత్వం తరపున 25వేల ఆర్థికసాయాన్ని తహశీల్దార్ మృతుడి భార్య రత్నమ్మకు అందించారు. ప్రభుత్వపరంగా తగు సహాయ సహకారాలు అందేలా చూస్తామని తహశీల్దార్ పేర్కొన్నారు.

## ఘనంగా శ్రీసుబ్రమణ్యస్వామి సోమవారోత్సవాలు

రామకుప్పం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త



స్థానికంగా వెలసిన శ్రీ సుబ్రమణ్యస్వామి సోమవారోత్సవాలు ఘనంగా మొదలయ్యాయి. ఈసందర్భంగా స్వామి వారికి పంచామృతాభిషేకం చేశారు. వివిధ రకాల పుష్పాలతో అలంకరించి ఉత్సవం నిర్వహించారు. ఏటా భా ద్రపద మాసంలో జరిగే ఈ సోమవారోత్సవాలకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరవుతారు. నిర్వాహకులు భక్తులకు వసతులు కల్పించి అన్నదానం జరిపారు.

## 2.26లక్షలు పలికిన గణపతి లడ్డూ

శాంతిపురం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త



మండలంలోని గు ండిశెట్టి పల్లిలో ఏర్పాటు చేసిన వినా యకుడి లడ్డూ ప్రసాదం రూ 2.26లక్షల ధర పలి కింది. గ్రామంలో లడ్డూ వేలం పాట నిర్వహించగా టీం బాలు, ఉమాపతి నాయుడు, వెలుగు నాగరాజు, హేమాద్రి, అనిల్ నాయుడు, చంద్రశేఖర్‌లు 2.26 లక్షలకు లడ్డూను సొంతం చేసుకున్నారు.

## అంగన్వాడి పిల్లలకు బ్యాగుల పంపిణీ

సదుం, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త



మండల పరిధిలోని బూరగమంద, దేవదారు మాకులపల్లె, జాంద్రపేటలోని అంగన్వాడీ కేంద్రాలకు సోమవారం రాష్ట్రీయ గ్రామీణ సాక్షరత మిషన్ ఆధ్వర్యంలో స్కూల్ బ్యాగ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిడిపిఓ వాణి శ్రీదేవి మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల్లో అన్ని రకాలైన సేవలు అందిస్తుందని పిల్లను అంగన్వాడీలో చేర్చాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ గ్రామీణ సాక్షరత మిషన్ తరపున పి కృష్ణయ్య అంగన్వాడి సూపర్వైజర్ మల్లీశ్వరి, చేనేత సహకార సంఘ సభ్యులు, బూరగ మంద పంచాయతీ కార్యదర్శి, ప్రధాన ఉపాధ్యాయులు,అంగన్వాడిఉపాధ్యాయులుఅనసూయ, నిర్మల, యమునారాణి తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీపై చట్టపరమైన చర్యలు

**చిత్తూరుహెల్త్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** బీహార్ అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో వుంచుకుని కాంగ్రెస్, ఆర్జెడీ పార్టీలు బిజెపి మీద అసత్య ప్రచారాలు చేస్తున్నాయని, ప్రధాని మోడీ తల్లి హీరా బెహన్ గారిపై బీహార్‌లో జరిగిన మహా ఘట్ బంధన్ వేదికపై రాహుల్ గాంధీ దారుణ వాఖ్యలు చేశారని సీనియర్ బిజెపి నాయకులు చిట్టిబాబు సోమవారం వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. భవిష్యత్తులో మహిళలపై రాహుల్‌గాంధీ ఎలాంటి అవమానకరమైన వాఖ్యలు చేయకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన పోలీసులను కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బ్రహ్మానందరెడ్డి, రెడ్డి మస్తాన్, షంషీర్‌భాష, ఉదయ్‌కుమార్, సునీల్‌కుమార్, హేమంత్ రూపేష్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలకు శుభాలుకలగాలి

తిరుమల,సెప్టెంబర్ 1ప్రభాతవార్తప్రతినిధి:



శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలకు శుభాలు కలగాలని స్వామివారిని ప్రార్ధించినట్లు ఎంఎల్‌సి డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం తెలిపారు. కుటుంబ సభ్యులతో కలసి సోమవారం ఉదయం తిరుమలకు చేరుకుని విఐపి బ్రేక్ దర్శనాల సమయంలోవెంకన్ననుదర్శించుకున్నారు.

## చీర్ల కిరణ్‌కు తెలుగుతేజం అవార్డు

**తిరుపతి,సెప్టెంబర్ 1ప్రభాతవార్త:** సిపిఎస్ ఉద్యోగుల రాష్ట్రనాయకుడు చీర్లకిరణ్‌కు తెలుగుతేజం అవార్డు ప్రదానం చేశారు. అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ శ్రీశ్రీకళావేదిక పల్నాడుజిల్లా నరసరావుపేటలో ఈ అవార్డును అందించారు. నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ ఆనందబాబు, రాష్ట్ర గ్రంధాలయం ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, పింగళివెంకయ్యమనవడు నరసింహ,రేవతి, శ్రీనివాసశాస్త్రి కళావేదిక సభ్యులు పాల్గొని చీర్లకిరణ్‌ను అభినందించారు.



## రేషన్ కార్డుల పంపిణీ వాయిదా

**ఉదయం 6 గంటల నుండే పెన్షన్ల పంపిణీ**

పలమనేరు, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:

ప్రతి నెలా 1వ తేదీన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 1న కూడా ఉదయం 6 గంటల నుండే సచివాలయ సిబ్బంది పెన్షన్ల పంపిణీ చేపట్టారు. పలమనేరు పురపాలక సంఘం పరిధిలో 4537 మందికి పెన్షన్లు పంపిణీ చేస్తున్నట్లు కమీషనర్ రమణారెడ్డి తెలిపారు. గంటావూరు. గాంధీనగర్, కాకాతోపు వార్డుల్లో దివ్యాంగులు, అనారోగ్య సంబంధిత వారికి స్వయంగా పెన్షన్లు పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు పురపాలక సంఘం పరిధిలో గత నెల జారీ చేసిన నోటీసులతో సంబంధం లేకుండా వృద్ధులకు, వికలాంగులకు అందరికీ ఇళ్ళ వద్దకు వెళ్ళి పెన్షన్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఇక పెన్షన్ల పంపిణీతో రేషన్ స్మార్ట్ కార్డుల పంపిణీ వాయిదా పడింది. సెప్టెంబర్ 10 వరకు రేషన్ షాపులు సచివాలయాల వద్ద, 10 తర్వాత తప్పి పోయిన వారికి ఇళ్ళ వద్దకు వెళ్ళి కార్డులు అందజేస్తామని సెలవిచ్చారు. దీంతో 1వ తేది వచ్చే సరికి రేషన్ కార్డుల కోసం ప్రజలు క్యూ కట్టారు. సచివాలయాల వద్దకు వెళితే రేషన్ షాపుల వద్దకు వెళ్ళాలని, రేషన్‌షాపుల వద్దకు వెళితే సచివాలయాల వద్దకు వెళ్ళాలని సిబ్బంది సూచించడంతో కొత్తగా కార్డులు కావాల్సిన వారు కాళ్ళరిగేలా తిరిగారు. చివరకు పెన్షన్ల పంపిణీతో రేషన్ స్మార్ట్ కార్డుల పంపిణీతో వాయిదా పడిందని తెలియడంతో ఉసూరుమంటూ ఇళ్ళకు తిరుగుముఖం పట్టారు. ఈ నెల 2 నుండి అయినా రేషన్ కార్డుల పంపిణీ ఉంటుందో లేదో వేచి చూడాల్సి వుంది.

## కరెంటు బిల్లుల నంబర్లు మార్చండి

పలమనేరు టౌన్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:



కరెంటు బిల్లుల నంబర్లు మార్చడంలో అధికారులు నిర్లక్ష్యం చూపుతున్నారు. గుట్టు చప్పుడు కాకుండా రెండు నెలలుగా నంబర్లు మార్చకుండా బిల్లులు వస్తుండడంతో వినియోగదారులు తికమక పడుతున్నారు. గతంలో బిల్లు చివరలో వున్న స్కానర్ కోడ్‌కు బిల్లు చూపితే సులభంగా బిల్లు చెల్లించే అవకాశం ఉండేది. ఐతే బిల్లు నంబర్లలో మార్పు చేయడంతో స్కానింగ్ కావడంలేదు. ఉదాహరణకు ప్రస్తుతం ఇస్తున్న బిల్లులో మొదటి నంబర్లు 562230 ప్రకారం ఉండగా కొత్తగా వచ్చిన నంబర్లు 582130గా మార్పు చేసుకోవాల్సి వుంది. మార్పు చేసుకున్న నంబర్లతోనే బిల్లు చెల్లించాల్సి వుంటుంది. లేదంటే బిల్లు చెల్లించడం వీలు పడదు. దీంతో ఎంతో మంది ఇళ్ళ వద్దే ఫోన్‌పే లేదా సదరన్ స్కాన్ ద్వారా స్కానింగ్‌తో కరెంటు బిల్లు చెల్లించే వినియోగదారులు కరెంటు ఆఫీసులకు వెళ్ళే పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా అధికారులు స్పందించాల్సి వుంది.

## గణనాధుని సన్నిధిలో యూపి విద్యాశాఖ మంత్రి

కాణిపాకం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:



ఉత్తరప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి కపిల్ దేవ్ అగర్వాల్ సోమవారం కుటుంబసమేతంగా కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన వారికి ఆలయ డిప్యూటీ ఈఓ సాగర్‌బాబు, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారు స్వామివారి సేవలో పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. వారికి వేదమండపంలో వేదాశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాలను, చిత్రపటాన్ని అందజేశారు. అలాగే శ్రీవీరాంజనేయస్వామి ఆలయం, నవగ్రహ ఆలయంలలో కూడా వారు పూజలు నిర్వహించారు.వారి వెంటఆలయ ఏ ఈఓ రవీంద్రబాబు, సూపరెండెంట్‌లు కోదండపాణి, వాసు తదితరులు పాల్గొన్నారు.

## కాణిపాకంలో నేడు (సోమవారం)

పగలు : అభిషేకం, , రాత్రి : గజవాహనము (ఏనుగు)సేవ

**ఉభయదారులు : కాణిపాకం వన్నియ నాయకర్ వంశస్థులు.**

సాంస కృతిక కార్యక్రమాలు: స్థానిక ఆస్థాన మండపంలో ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు వై.జయలక్ష్మి, పెనుమూరు వారిచే ప్రవచనం, 11 గంటల నుండి 12 గంటల వరకు బి.మునిరత్నంరెడ్డ తాటిమాకులపల్లె, 12 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు ఎన్.మైథిలి తిరుపతి, 1 గంటల నుండి 2 గంటల వరకు ఇ.రామకృష్ణ వరప్రసాద్ కర్నూలు వారిచే భక్తిరంజని,3 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సుమతి భాగవతారిణి, తిరుపతి వారిచే హరికథ, 2 గంటల నుండి 3 గంటల వరకు శాంతి, కాకినాడ, 5గంటల నుండి 6 గంటల వరకు ఎస్.కావ్యసింగ్, శ్రీకాళహస్తి, 6 గంటల నుండి 7 గంటల వరకు జాతీయ సాంస్కృతిక పరిశోదన మరియు శిక్షణ సంస్థ దక్షిణ ప్రాంతం కేంద్రం, 7 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు టి.సాయికృష్ణ, సత్యకృష్ణ, కూచిపూడి, 8 గంటల నుండి 9 గంటల వరకు తలారి రోజశ్రీ, వారిచే కూచిపూడి, భరతనాట్యం, హరికథలు, 9గంటల నుండి 11 గంటల వరకు జి.శీనయ్య శ్రీకళానాట్యమండలి, 11 గంటల నుండి అర్ధరాత్రి 1గంట వరకు సుందరరామయ్య, పరమేశ్వరి నాట్యమండలి పౌరాణిక నాటక ప్రదర్శనలు గ్రామోత్సవం ప్రారంభమైనప్పటినుండిపలు బృందాలచే కోలాటాలు, చెక్కభజనలు, వంటి సాంస్కృతిక కార్యక్రమాలు

## పేదల సేవలో కూటమి ప్రభుత్వం

కుప్పం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త



సిఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పేదల సేవకే తొలి ప్రాధాన్యత ఇస్తోందని ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం పేర్కొన్నారు. సోమవారం యామనూరు, గుండ్లసాగరం గ్రామాల్లో ఆయన ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు కేవలం ఆర్థికసాయం మాత్రమే కాదని ప్రభుత్వం పేదల పట్ల చూపుతున్న అభిమానంతో పాటు సంక్షేమానికి నిదర్శనమన్నారు. ఇచ్చిన హామీలను సిఎం చంద్రబాబు అమలు చేస్తున్నారన్నారు.తమ ప్రభుత్వం సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేస్తోందన్నారు. ఈసందర్భంగా ప్రజల సమస్యల అడిగి తెలుసుకుని వాటి పరిష్కారంకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నేతలు బాలాజీ, అమీర్,అరుణాచలం, స్థానిక నేతలు పాల్గొన్నారు.

## 376మందికి ఉచిత కేన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు

శాంతిపురం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త



స్థానిక పిహెచ్‌సి ఆవరణలో బసవతారకం ఇండో - అమెరికన్ కేన్సర్ ఆస్పత్రి అధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కేన్సర్ స్క్రీనింగ్ శిబిరానికి విశేష స్పందన లభించింది. 376మందికి వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరానికి ప్రజలు భారీ సంఖ్యలో హాజరు కావడం విశేషం. మంగళవారం కుప్పంలో శిబిరం ఉంటుందని వైద్యులు తెలిపారు. కార్యక్రమంలో నేతలు విశ్వనాథనాయుడు, ఉదయ్‌కుమార్, జనార్ధనరెడ్డి, గోపాల్ పాల్గొని ప్రస ంగించారు. ఈ శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కేన్సర్ లక్షణాలు ఉంటే ముందుగా గుర్తించి చికిత్స పొందితే తగ్గిపోతుందన్నారు.

## రేషన్‌స్మార్ట్‌కార్డులు పంపిణీ

శాంతిపురం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త



మండలంలోని నలభై చౌక దుకాణాల పరిధిలో స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. శాంతిపురం, బొమ్మనపల్లి షాపుల వద్ద అధికారులు, నేతలు కార్డులు లబ్దిదారులకు అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కార్డుతో కలిగే ప్రయోజనాలు వివరించారు. కార్యక్రమంలో తహశీల్దార్ శివయ్య, టిడిపి మండల అధ్యక్షుడు విశ్వనాథనాయుడు, మాజీ వైస్ ఎంపిపి ఉదయ్‌కుమార్, పిఎసిఎస్ ఛైర్మన్ గోపాల్, మాజీమండలపార్టీఅధ్యక్షుడు జనార్ధనరెడ్డి, నేతలు రమేష్, బాలకృష్ణనాయుడు, ఆనందరెడ్డి పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**తవణంపల్లి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఓ వ్యక్తి సోమవారం మృతి చెందినట్లు స్థానిక ఎస్ఐ చిరంజీవి తెలిపారు. కాణిపాకం-చిత్తూరు రహదారి పిఎన్‌ఆర్ కళ్యాణ మండపం సమీ పంలో చిత్తూరు మురుగానిపల్లికి చెందిన ఇజిల్ అరసన్ అనే వ్యక్తి ఆదివాకం మోటర్ సైకిల్‌పై వస్తుండగా గుర్తు తెలియని వాహనం మోటర్ సైకిల్‌తో పాటు మరో పాదచారిని ఢీకొంది. దీంతో ఇజిల్ అరసన్‌తో పాటు పాదచారికి గాయాలు కావడంతో స్థానికులు వీరిని చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం రాణిపేట సిఎంసికి అక్కడి నుండి వేలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం ఉదయం ఇజిల్ అరసన్ మృతి చెందినట్లుఎస్ఐతెలిపారు. ఈమేరకుకేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చిరంజీవి పేర్కొన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## చంద్రబాబు పాలన భేష్ : అమరనాథరెడ్డి ప్రశంశలు

పలమనేరు, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలన బేష్ అని పలమనేరు ఎమ్మెల్యే అమరనాథరెడ్డి అన్నారు. సోమవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ చంద్రబాబు పాలనపై ప్రశంశల వర్షం కురిపించారు. చంద్రబాబునాయుడు సిఎంగా 30 ఏళ్ళు పూర్తి చేసుకున్నారని తెలిపారు. మూడు దశాబ్దాల కాలంలో నాలుగుసార్లు ముఖ్యమంత్రిగా 30కిపైగా కీలకమైన పథకాలు అమలుచేసి సంస్కరణలు తీసుకు వచ్చిన ఘనత అయనకే దక్కుతుందన్నారు. ప్రజల వద్దకు పాలన, జన్మభూమి కార్యక్రమం, క్లీన్ అండ్ గ్రీన్, దీపం, ఆదరణ, పథకం, డ్రాక్రా సంఘాల ఏర్పాటు, ఐటికిప్రాధాన్యత, హైటెక్ సిటీ నిర్మాణం, అన్నా క్యాంటీన్‌ల ఏర్పాటు, నదుల అనుసంధానం, వంటి కార్యక్రమాలతో సంచలనం సృష్టించారని ముఖ్యమంత్రిగా రెండు తెలుగురాష్ట్రాల్లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి విజన్ ఉన్న నాయకుడుగా నిరూపించారని వివరించారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగా తెలుగువారి అభివృద్ధికి ఎనలేని కృషి చేసి తనకంటూ చెరగని ముద్ర వేసుకున్నారని కొనియాడారు. రాష్ట్ర విభజన అనంతరం ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం ఆయన చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. సుధీర్ఘకాలం ఆయనతో కలిసిపనిచేయడం తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు.

## అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారునికి పింఛన్ అందిస్తాం

ఎమ్మెల్యే థామస్

వెదురుకుప్పం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :



అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారునికి పింఛన్ అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని తప్పుడు ప్రచారాలు నమ్మవద్దని రాష్ట్ర ప్రభుత్వ విప్, గంగాధర నెల్లూరు నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ వియం.థామస్ అన్నారు. మండలంలోని మాంబేడు పంచాయితీ పరిధిలోని ధర్మాచెరువు గ్రామంలో ఎన్‌టిఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా హాజరైన ఎమ్మెల్యేకు ధర్మాచెరువు ప్రజలు హారతులతో స్వాగతం పలికారు. ప్రతి ఇంటికివెళ్ళి లబ్ధిదారులకు పింఛన్ అందేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన వారందరికి పింఛన్ అందజేస్తుందని, కొందరు కావాలని ప్రభుత్వం పై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని వారి మాటలు నమ్మవద్దని చెప్పారు. మహిళలు స్త్రీ శక్తి పథకంతో ప్రయోజనం పొందుతున్నారా అన్ని మహిళలతో మాట్లాడి తెలుసుకున్నారు. అనంతరం డ్వాక్రా మహిళలకు పది లక్షల రూపాయాలు స్వయం ఉపాధి కోసం చెక్కులుఅందజేశారు.స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గం ఇన్‌చార్జీ పొన్నా యుంగధర్, మండల టిడిపి అధ్యక్షులు లోకనాథ రెడ్డి, క్లష్టర్ ఇన్‌చార్జీ మోహన్ మురళి, సింగిల్ విండో ఛైర్మెన్ సుధాకర్ రెడ్డి, తహాశీల్ధార్ బాబు, ఎంపిడివో పురుషోత్తం, సర్పంచ్ శ్రీనాధ్ రెడ్డి, నాయకులు మోహన్‌యాదవ్,గుణశేఖర్ యాదవ్, చంద్రబాబు రెడ్డి, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## బోయకొండలో గోశాలకు రూ. 25వేలు విరాళం

బోయకొండ(చౌడేపల్లి), సెప్టెంబర్ 1 ప్రభాతవార్త



శక్తిక్షేత్రం బోయకొండ గంగమ్మ దేవస్థానం తరపున నిర్వహిస్తున్న గోశాలకు దాతలు రూ. 25వేలను విరా ళంగా అందించారు. కొండపై గల కార్యాలయంలో కోలారుకు చెందిన మంజునాథ్, ఉమాదేవి దంపతులు ఇఓ, ఉపకమీషనర్‌కు విరాళం మొత్తాన్నందించారు. వారికి అమ్మవారి దర్శనభాగ్యం కల్పించి, పవిత్ర తీర్థ ప్రసాదాలందించి సత్కరించారు. ఆలయ అధికార, అర్చక, సిబ్బంది పాల్గొన్నారు.

## ధర్మకర్తల మండలి నియామకాల్లో నిబంధనలు పాటించాలి

బోయకొండ(చౌడేపల్లి), సెప్టెంబర్ 1 ప్రభాతవార్త



బోయకొండ గంగమ్మ దేవస్థానం ధర్మకర్తల మండలి నియామకంలో నిబంధనలు పాటించాలని సింగిల్ విండో అధ్యక్షుడు హరిరాయల్ తేదేపా నాయకులతో కలసి ఇఓ, ఉపకమీషనర్ ఏకాంబరంకు వినతి పత్రాన్నందించారు. దేవాదాయధర్మాదాయశాఖ, ప్రభుత్వ నిబంధనల మేరకు ఎలాంటి కేసులు లేని వారిని గుర్తించాలనీ, అర్హత లేని వారి వివరాలను ఉన్నతాధికారులకు నివేదించాలన్నారు. ఈమేరకు వారు వినతి పత్రాన్నందించారు. కార్తీక్‌మురళీధర్, విద్యాసాగర్‌నాయుడు, ఫణీ, నగేష్, ఈశ్వర్, రాఖీ పాల్గొన్నారు.

## ధర్మకర్తల మండలి అభ్యర్థుల దరఖాస్తుల పరిశీలన



బోయకొండ(చౌడేపల్లి), సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

శక్తిక్షేత్రం బోయకొండ గంగమ్మ దేవస్థాన ధర్మకర్త మండలి నియామకంలో మలిఘట్టం ధరఖాస్తుల పరిశీలన జరిగింది. ఆగస్టు 7న ఆలయ ధర్మకర్తల మండలి సభ్యత్వానికి కూటమి ప్రభుత్వం ప్రకటన విడుదల చేసింది. ఆగస్టు 27లోపు గడవు విధించింది. దీంతో 115మంది కూటమి నాయకులు, ఇతరులు ధరఖాస్తు చేసుకొన్నారు. సోమవారం దరఖాస్తులను ఇఓ, ఉపకమీషనర్ ఏకాంబరం పరిశీలించారు. సాయంత్రం సమయం పూర్తయినప్పటికి 88మంది హాజరై తమ దరఖాస్తులను పరిశీలన చేసుకున్నట్లు ఆలయ వర్గాలు తెలిపాయి. వీటిని ఉన్నతాధికారులకు నివేదిస్తున్నట్లు వారు తెలిపారు.

సిడిపిఎల్ 3 : ధరఖాస్తులను పరిశీలిస్తున్న అధికారులు

## సకాలంలో చెల్లించి ఆదర్శంగా నిలవాలి : డిఎంజి రేఖ

చౌడేపల్లి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త



స్వయం సహాయ సంఘాల మహిళలు రుణాలను సకాలంలో చెల్లించి ఇతరులకు ఆదర్శంగా నిలవాలని వెలుగు డిఎంజి రేఖ అన్నారు. స్థానిక వెలుగు భవనంలో మండలస్థాయి సర్వసభ్య సమావేశం జరిగింది. బ్యాంకు, ఉన్నతి, స్త్రీనిధి వంటి రుణాలను తీసుకొన్న మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలనీ, అదే తరహాలో చెల్లింపులు జరిపి వేరొకరికి సాయం చేయాలన్నారు. గడచిన సంవత్సరపు మండల సమాఖ్య లావాదేవీలు, రాబోయే సంవత్సరపు వార్షిక బడ్జెట్‌పై చర్చించారు. అనంతరం మండల సమాఖ్య నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. మండల సమాఖ్య అధ్యక్షురాలిగా కుమారి, కార్యదర్శిగా నదియారాణి, కోశాధికారిగా రజితలను ఎన్నుకొన్నారు. ఎపిఎం సుబ్రమణ్యం, సిసిలు సుగుణ, శ్రీనివాసులు, నాగరత్న, వెలుగు సమాఖ్యల మహిళలు పాల్గొన్నారు.

## ఎంపిడిఓ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల సమావేశం నిర్వహించాలి

పూతలపట్టు, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త

పూతలపట్టు మండలం ఎంపీడీవో కార్యాలయం నందు ప్రతినెల ప్రజా ఫిర్యాదుల సమావేశం నిర్వహించాలని, స్థానికంగా మండలంలో నెలకొన్న సమస్యలు తీరి ఒక కొలికి రావాలన్నా ఎంపీడీవో ఆఫీస్ నందు ప్రజా ఫిర్యాదుల సమావేశం నిర్వహిస్తే మండల రైతాంగానికి, మండల ప్రజలు పరిష్కారం కానటువంటి సమస్యలు కూడా పరిష్కారం అవుతాయని పూతలపట్టు మండల ప్రజలు రైతులు ఆశాజనకంగా ఎదురుచూస్తున్నారు. అందువల్ల జిల్లా అధికారులు స్పందించి పూతలపట్టు ఎంపీడీవో ఆఫీసు నందు ప్రజా ఫిర్యాదుల కార్యక్రమం నిర్వహించేలా చొరవ చూపాలని ప్రజల కోరుతున్నారు.

## యధావిధిగా నియోజకవర్గ జనసేన కమిటీ

పుంగనూరు సెప్టెంబర్ 1 ప్రభాతవార్త



పార్టీ కేంద్ర శాఖ ఆదేశాల మేరకు నియోజకవర్గ జనసేన పార్టీ కమిటీ సభ్యులు యధావిధిగా కొనసాగుతారనిపార్టీ ఉమ్మడి జిల్లాల ప్రధాన కార్యదర్శి చిన్న రాయల్ ప్రకటించారు. తనతోపాటు ఉమ్మడి జిల్లాల ప్రధాన కార్యదర్శిగా పగడాల రమణ, జావిద్ భాష, లీగల్ సెల్ కార్యదర్శిగా శ్రీనివాసులు, ప్రోగ్రాం కమిటీ సభ్యుడుగా ఆవుల చైతన్య వ్యవహరిస్తారని తెలిపారు. అలాగే పుంగనూరు మండల అధ్యక్షుడుగా విరుపాక్షి, చౌడేపల్లి మండలం అధ్యక్షుడిగా పురుషోత్తం, సదువు అధ్యక్షుడుగా నాగభూషణ, రొంపిచర్ల అధ్యక్షుడిగా అంచల రెడ్డి శేఖర్, పులిచెర్ల అధ్యక్షుడు గా దీప మోహన్, సోమల అధ్యక్షుడుగా నాగభూషణ్, పుంగనూరు పట్టణ అధ్యక్షుడిగా గాజుల నరేష్ పదవులలో కొనసాగుతారని తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో తెలంగాణ యువకుడు మృతి

..రేణిగుంట సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రం జగిత్యాలకు చెందిన సన్నెత్ కుమార్ (33) తిరుపతి కరకంబాడి మార్గంలోని వెంకటాపురం క్రాస్ వద్ద రోడ్డు ప్రమాదంలో గాయపడి రుయాలో చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన ఆదివారం జరిగింది. పోలీసు కథనం మేరకు వివరాలు ఇలా.... సన్నెత్ కుమార్ తిరుపతి లోని ఒక మెడికల్ షాపులో పనిచేస్తూ బుల్లెట్ మోటార్ సైకిల్ పై సొంత పనిమీద మిత్రుడు బాబావల్లితో కలిసి కరకంబాడి వైపు వెళుతున్నారు. వెంకటాపురం క్రాస్ వద్ద వెంకటాపురం నుండి మెయిన్ రోడ్డు వైపుకు వస్తున్న ఆటో బుల్లెట్ మోటార్ సైకిల్ ను ఢీకొంది. ఈ ప్రమాదంలో ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులు ఇద్దరిని తిరుపతి రూయాసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు.సన్నెత్ కుమార్ చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం సోమవారం ఆయన తండ్రి పరమేశ్వర్ రెడ్డికి అప్పగించారు. రేణిగుంట అర్బన్ సీఐ జయచంద్ర కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా ప్రజల్లోకి తెలుగుదేశం

**– చిత్తూరు నగర, రూరల్, గుడిపాల మండల పార్టీల అధ్యక్షులను నియమించిన ఎమ్మెల్యే గురజాల**

చిత్తూరు, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:

స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో వుంచుకుని తెలుగుదేశం పార్టీని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్ళాలని ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ నాయుడు పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు సోమవారం చిత్తూరు నగర, చిత్తూరు రూరల్, గుడిపాల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులతో పాటు పార్టీ అనుబంధ విభాగాల నాయకులు, సభ్యులను నియమించి ప్రకటించారు. లక్ష్మీనగర్ కాలనీలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రజా దర్బార్ హాలులో నిర్వహించిన ఈ కార్యక్రమానికి నియోజకవర్గ పరిశీలకులు రాంప్రసాద్‌రెడ్డి, శ్రీధర్ వర్మ, రెడ్డప్ప, గిరినాయుడులు హాజరయ్యారు. గుడిపాల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా సుబ్బానాయుడు, ప్రధాన కార్యదర్శిగా బాలసుబ్రమణ్యంలను నియమించి మరో 8 అనుబంధ కమిటీలను ఏర్పాటు చేశారు. అలాగే చిత్తూరు రూరల్ మండల పార్టీ అధ్యక్షుడిగా రఘు, ప్రధాన కార్యదర్శిగా స్వామినాథన్‌లను నియమించారు. అలాగే చిత్తూరు



రూరల్ మండలంలో పార్టీకి అనుబంధంగా మరో 11 అనుబంధ కమిటీలను ఏర్పాటు చేశారు. అలాగే చిత్తూరు నగర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా నరేష్, ఉపాధ్యక్షురాలిగా వరలక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా పచ్చయప్ప, తెలుగు యువత అధ్యక్షుడిగా గోకుల్, తెలుగు మహిళ అధ్యక్షురాలిగా నళినీ తిరుకుమరన్, అలాగే మరో ఏడు అనుబంధ కమిటీలను ఎమ్మెల్యే ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ కమిటీల్లో వీలైనంత మందికి స్థానం కల్పించడం జరిగిందని, పదవులు రాని వారు నిరుత్సాహపడాల్సిన అవసరం లేదన్నారు. రాష్ట్ర, జిల్లా స్థాయి పదవులు ఇంకా భర్తీ చేయాల్సి వుందని, వారికి ఇందులో స్థానం కల్పించడం జరుగుతుందన్నారు. పార్టీలో పదవులు పొందిన వారు అందరిని కలుపుకుని పార్టీని బలోపేతం చేయానికి ముందుకు వెళ్ళాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సిఆర్ రాజన్, మేయర్ అముద, చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలత, డిప్యుటీ మేయర్ రాజేష్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బిఎన్.రాజసింహులు, రాష్ట్ర తెలుగుదేశం అధికార ప్రతినిధి వెంకిటీల సురేంద్రకుమార్, కస్టర్, డివిజన్ ఇన్‌ఛార్జీలు, వివిధ కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

# గూడూరు డివిజన్

## ఆర్టీసీ కార్మికురాలికి న్యాయం చేయండి



సూళ్లూరుపేట, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త: సూళ్లూరుపేట ఆర్టీసీ డిపోలో పనిచేస్తున్న వి.పద్మను అకారణంగా సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ గత కొన్నిరోజులుగా నేషనల్ మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం నాలుగోరోజు రిలే నిరాహార దీక్ష చేస్తూ స్థానిక ఆర్డీఓ, తహశీల్దార్‌కు వినతిపత్రాలు అందజేశారు. అనంతరం ఆలిండియా హ్యూమన్ రైట్స్ కమిషన్ సభ్యులు సాల్మన్‌రాజు దీక్షా శిబిరాన్ని సందర్శించి సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంయు నాయకులు పోలయ్య, శంకరయ్య, చెల్లయ్య, జానకిరామయ్య, మాధవయ్య, పద్మ, సుబ్బలక్ష్మి, మస్తాన్, ఆనంద్, వెంకటయ్య, మధు తదితరులు పాల్గొన్నారు.

## పోలేరమ్మ జాతరకు వీధి దీపాల ఏర్పాటు



వెంకటగిరి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త: ఈనెల 10,11 తేదీల్లో జరగబోవు పోలేరమ్మ జాతర సందర్భంగా పట్టణంలోని 14వ వార్డు బొగ్గుల మెట్ట ప్రాంతంలో వీధి దీపాలన అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. 14వ వార్డులో వీధి దీపాలు ప్రజలు ఇబ్బంది పడుతున్నట్లు కౌన్సిలర్ ఆరి శంకరయ్య ఫిర్యాదు మేరకు అధికారులు స్పందించి వీధి దీపాలను ఏర్పాటు చేశారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఏఎంసీ ఛైర్మన్



వెంకటగిరి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త: పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ ఛైర్మన్ పునుగోటి విశ్వనాథం (మురుగ) తెలిపారు. పట్టణంలోని మల్లమ్మగుడి వీధి, 24వవార్డులలో టిడిపి నాయకులతో కలిసి ఆయన ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ప్రతినెలా ఒకటో తేదీ పెన్షన్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఒకటో తేదీ సెలవు వస్తే 30వ తేదీన పెన్షన్లు పంపిణీ చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ ఛైర్మన్ రాజేశ్వరరావు, పద్మశాలి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గంగాధర్, నాయకులు మధు నాయుడు, సత్యనారాయణ,మంకు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం మరొకరికి ప్రాణదానం లాంటిది : సిఐ



వెంకటగిరి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త: రక్తదానం మరొకరికి ప్రాణదానం లాంటిదని సిఐ ఏవి రమణ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ వ్యవస్థాపకులు కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరిం చుకొని. జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు అనిల్‌కుమార్ రామారావు. ఆధ్వర్యంలో వెంకటగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని విజయవంతం చేయడంలో వెంకటగిరి ప్రభుత్వ వైద్యశాల నుంచి డాక్టర్ ఎస్.కే. జిలాని, డాక్టర్ సాయి సతీష్, డాక్టర్ లక్ష్మినారాయణ, వారి వైద్య సిబ్బంది కీలక పాత్ర వహించారు. అనంతరం రక్తదాతలకు భోజన సదుపాయం కల్పించిన నెల్లూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి చామ్మిడి రాధమ్మకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సహకరించిన జనసేన పార్టీ నాయకులు అరవరా జేష్, కోన రవిశంకర్. ఫణి కుమార్. ఎద్దు రామ్మోహన్, మైనార్టీ సంఘు అధ్యక్షులు ఎస్కే రిజ్వాన్, నీటి సంఘం నాయకులు పులి శీను, బిజెపి ప్రధాన కార్యదర్శి పిల్లిల మల్లి, వీరమహిళ పువ్వాడి ప్రవల్లిక, పువ్వాడి నరేష్ , సుజాత, వరలక్ష్మితో పాటు పలువురు స్థానిక నాయకులను, అభినందించారు.

## గూడూరు జిల్లా అనేది ప్రజలను నమ్మించడానికి



వాకాడు, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త: కేంద్ర రాష్ట్ర బృందాలు కమిటీ లేకుండానే, ప్రజాభిప్రాయ సేకరణ జరగకుండానే గూడూరు జిల్లా అనేది ప్రజలను నమ్మించడానికే అని వైఎస్ఆర్సిపి రాష్ట్ర కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డ్ మాజీ చైర్మన్ నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. సోమవారం వాకాడు నేదురుమల్లి నివాసంలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏ విషయంలో మాట మీద నిలబడుడు, చెప్పిన విధంగా దాఖలు లేవని విమర్శించారు, కూటమి ప్రభుత్వం చెప్పింది చెప్పిన విధంగా వైకాపా నాయకులుపై అక్రమ కేసులు పెట్టడంలో సమర్థవంతంగా పనిచేస్తుందని విమర్శించారు. ఈ సమావేశంలో వైకాపా జిల్లా అధికార ప్రతినిధి కొడవలూరు దామోదర్‌రెడ్డి, వాకాడు మండల కన్వీనర్ సుధాకర్ నాయుడు, హాజీ ఎంపీపీ దువ్వూరు మధుసూదన్ రెడ్డి, సర్పంచ్ సిద్ధారెడ్డి మధుసూదన్ రెడ్డి, సర్పంచి విజయ్ రెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు వెంకట రమణయ్య, సర్పంచ్ వెంకట రత్నమ్మ, ఉప సర్పంచులు పాపా రెడ్డి రాజశేఖర్ రెడ్డి, వెంకటరత్నం, నాయకులు నాగూర్‌రెడ్డి, రవిశేఖర్‌రెడ్డి, మారు బోయిన రత్నయ్య, నల్లారెడ్డి మధుసూదన్‌రెడ్డి, శ్రీధర్, వాకాటి రవికుమార్, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## పాఠశాలకు లైబ్రరీ షెల్ఫ్ బహూకరణ



సూళ్లూరుపేట, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త: లయన్స్ క్లబ్ సూళ్లూరుపేట, షార్ వారి ఆధ్వర్యంలో తడ మండలం అండగుండల గ్రామంలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు లైబ్రరీ షెల్ఫ్‌లను సోమవారం అందజేశారు. లయన్స్ క్లబ్ సభ్యులు అప్పారావు జన్మదినం సందర్భంగా స్థానిక నాగేశ్వరస్వామి దేవస్థానం ఛైర్మన్ టి.ఆదినారాయణరెడ్డి చేతులు మీదుగా ఈ షెల్ఫ్‌లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు రఘురామయ్యకు అందజేశారు. అలాగే విద్యార్థులకు ఉపయోగపడే నోట్‌బుక్స్ స్టడీ టైమ్ పట్టికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ లలిత, రీజియన్ సెక్రటరీ డాక్టర్ ఆది శేషారెడ్డి, సభ్యులు వసుంధర, లలితారెడ్డి, హేమలత, మధుసూదన్‌రెడ్డి, మురళీధర్, రాధాకృష్ణరావు, హరినారాయణరెడ్డి, సురేష్, అంకుల్‌రావు, శివకుమార్, ఉపాధ్యాయులు ఉస్మాన్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్ల పంపిణీలో ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ



పెళ్లకూరు, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త : మండలంలో ఉన్న పెళ్లకూరు దళిత కాలనీలో సోమవారం నాడు జరిగిన సామాజిక పింఛన్ల కార్యక్రమంలో సూళ్లూరుపేట నియోజకవర్గ శాసన సభ్యురాలు నెలవల విజయశ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంపై ప్రతిపక్షాలు వికలాంగులు పింఛన్లను కావాలని తొలగించిందని అసత్య ఆరోపణలు చేస్తూ ప్రజలకు అనవసరపు భయాలను కలిగిస్తున్నారు అన్నారు. కూటమి ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్ ఇస్తుందని ఇందులో ప్రజలు భయపడాల్సి న పని లేదన్నారు. మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎల్లప్పుడూ పేద ప్రజల పక్షాన ఉంటూ పేదల అభ్యున్నతి కోసమే పాటుపడతాడు అన్నారు.ఈ పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో తెదేపా మండలాధ్యక్షులు సంచి కృష్ణయ్య తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పేరం రమేష్ నాయుడు వేలూరు మురళీకృష్ణారెడ్డి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కన్నలి వాసు బైనా సుబ్రహ్మణ్యం రెడ్డి పొనబాక పోలయ్య ఉచ్చూరు ప్రసాద్‌రెడ్డి మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## స్మశాన వాటికకు దారి చూపండి

పెళ్లకూరు, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడానికి సోమవారం నాడు పెళ్లకూరు గ్రామానికి విచ్చేసిన సూళ్లూరుపేట నియోజకవర్గ శాసనసభ్యురాలు నెలవల విజయశ్రీకి పెళ్లకూరు మండలం ఎస్సి సెల్ అధ్యక్షులు కన్నలి వాసు దళితుల స్మశాన వాటికకు దారిని కల్పించమని వినతి పత్రం సమర్పించారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వంలో అయినా పరిష్కారం దొరుకుతుందని ప్రజలు ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారు

## విద్యుదాఘాతంతో వరికోత యంత్రం డ్రైవర్ మృతి!

కోట, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త: మండలంలోని ఉచ్చువారిపాలెం గ్రామ సమీపంలో సోమవారం వరికోతయంత్రం నడుపుతున్న రవి (22) విద్యు దాఘాతానికి గురై మృతిచెందాడు. రవి, నాగరాజులు అన్నదమ్ములు. వీరు కర్ణాటక రాష్ట్రం రాయచూరు జిల్లా చందనూర్ మండలం గుడుగులదిన్నె గ్రామానికి చెందిన వారిగా గుర్తించారు. వీరిద్దరు గత నెల 22వ తేదీ నుంచి ఈ ప్రాంతానికి వచ్చి వరికోతలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో పొలాల్లోకి వెళ్లేందుకు రోడ్డు మార్గాన రవి వరికోతయంత్రాన్ని తీసుకెళు తుండగా, విద్యుత్ తీగలు తగలడంతో అతను మృతిచెందాడు. సమాచారం తెలుసుకున్న ఎస్ఐ పవన్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వైఎస్ఆర్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొనండి

పెళ్లకూరు, సెప్టెంబరు 1 ప్రభాతవార్త: వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాల దగ్గర నివాళులర్పించే కార్యక్రమం చేయాలని మండలంలో ప్రతి గ్రామంలో ఉన్న వైయస్సార్సీపి కార్యకర్తలు నాయకులు తప్పనిసరిగా పాల్గొని జయప్రదం చేయాలని వైయస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి మాజీ ఎన్‌డిసిబి ఛైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి కోరారు.

## సేంద్రియ ఎరువుల వాడకం ద్వారా అధిక లాభాలు

**- జిల్లా వనరుల కేంద్రం అధికారి వేణుగోపాల్**



వెంకటగిరి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త: రైతులు సేంద్రియ ఎరువుల వాడకం ద్వారా పెట్టుబడి తక్కువ అధిక లాభాలు వస్తాయని జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి వేణుగోపాల్ తెలిపారు. వరిలో సమగ్ర ఎరువుల యాజ మాన్యం రైతుకు లాభదాయకం జిల్లా వనరుల కేంద్రం తిరుపతి వారిచే వెంకటగిరి డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు వారి ఆధ్వర్యంలో రైతు సేవా కేంద్ర సిబ్బందికి డివిజనల్ స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జీవన ఎరువులను కూడా కలిపి వాడినట్లయితే రైతుకు ఖర్చు తగ్గడమే కాక ఆదాయం పెరగడంతో పాటు పర్యావరణానికి హితం చేకూరుతుందని తెలియజేశారు. వెంకటగిరి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు అనసూయ మాట్లాడుతూ వ్యవసాయ శాఖలో అమలు అవుతున్న వివిధ పథకాలు పంట నమోదు ప్రాముఖ్యత గురించి వివరించారు. వెంకటగిరి డివిజన్ వ్యవసాయ అధికారులు సుజాత, శిరీష, విజయలక్ష్మి, ప్రవీణ వ్యవసాయ శాఖ సిబ్బంది మరియు జిల్లా వనరుల కేంద్రం ఏ ఈ ఓ రవి ప్రసాద్ పాల్గొన్నారు

## నేడు విద్యుత్ కోత

వెంకటగిరి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త : ఈ నెల 10,11 తేదీలలో జరగనున్న పోలేరమ్మ జాతర సందర్భంగా పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ట్రాన్స్ఫార్మర్ల మరమ్మత్తులు, కరెంటు తీగలకు అడ్డొస్తున్న చెట్ల కొమ్మలను తొలగించే కార్యక్రమాన్ని చేపడుతున్నట్టు పట్టణ డిఈఈ సీనయ్య నేడు ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

## వైకాపా బలోపేతానికి కృషి...నూతన మండల కన్వీనర్



వాకాడు, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త: మండలంలోని వైకాపా బలోపేతానికి తన వంతు కృషి చేసి, సమ్మర్థవంతంగా పనిచేస్తానని వాకాడు మండల నూతన పార్టీ అధ్యక్షుడు ఏనుగు సుధాకర్ నాయుడు అన్నారు. సోమవారం వాకాడులో నేదురుమల్లి రామ్ కుమార్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి తనపై నమ్మకంతో ఈ పదవి ఇచ్చినందుకు సుధాకర్ నాయుడు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## సీఎం చంద్రబాబు తోనే రాష్ట్రంలో సుపరిపాలన : మట్టం



గూడూరు, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త: సీఎం చంద్రబాబుతోనే రాష్ట్రంలో సుపరిపాలన అని తిరుపతి పార్లమెంట్ తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణిరెడ్డి పేర్కొన్నారు. సోమ వారం గూడూరు మండల పరిధిలోని చెన్నూరు గ్రామంలో పెన్షన్లను పంపిణీ చేశారు. మట్టం శ్రావణి రెడ్డి మాట్లాడుతూ పెన్షన్లు పెంచిన ఘనత చంద్ర బాబుకి దక్కుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఒక్కొక్కటిగా సూపర్ ఎ క్స్ పథకాలను అమలు చేస్తూ ప్రజల మన్ననలను సీఎం చంద్రబాబు నాయుడు పొందుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు కరుణాకర్‌రెడ్డి, నీటి సంఘం అధ్యక్షుడు యరమావు హేమ కుమార్‌రెడ్డి, అల్లంకృష్ణయ్య, కటికాల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతోనే మానసికోల్లాసం : ఎమ్మెల్యే



గూడూరు, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త : గూడూరు ప్రగతి సేవ సంస్థ ఆధ్వర్యంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదిన సెప్టెంబర్ 5 ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రాష్ట్రస్థాయి టీచర్స్ క్రికెట్ లీగ్ పోటీలు అల్లూరి ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియం నందు రెండవ రోజు సోమవారం ప్రారంభమయ్యాయి. రెండవ రోజు మొదటి మ్యాచ్ గూడూరు మండలం డక్కిలి మండలం మ్యాచ్‌ని మయూరి శ్యామ్ యాదవ్ ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్, కొండూరు రామరాజు, రిటైర్డ్ హెడ్మాస్టర్ ప్రగతి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## అర్హులైనవారికి దివ్యాంగులకు పెన్షన్‌లు : ఎమ్మెల్యే



గూడూరు, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త: అర్హులైన దివ్యాంగులందరికీ పెన్షన్ ఇవ్వడం జరుగుతుందని ప్రతిపక్షాలు పెన్షన్లు పూర్తిగా తొలగిస్తున్నామని అవాస్తవ ప్రచారాలు చేస్తున్నాయని వాటిని నమ్మవద్దని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ కోరారు. గూడూరు పట్టణంలోని 16వ వార్డులో పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. స్థానిక నాయకులు ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికారు. అనంతరం పోలేరమ్మ ఆలయం వద్ద పూజలు నిర్వహించి పెన్షన్లను లబ్ధిదారులకు అందజేశారు. అర్హులైన దివ్యాంగుల పెన్షన్లు ఇవ్వడం జరుగుతుందని ఎవరు ఆందోళన చెందవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో కిరణ్ కుమార్, బిల్లు చెంచురామయ్య శివకుమార్, సుమన్, పావని ,ముని గిరీష్, రవీందర్ రెడ్డి, ప్రణీత్ యాదవ్, జహంగీర్, రహీం, ఇజ్రాయిల్, సురేంద్ర, అమరయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మన్నెగుంట వద్ద ఉద్రిక్త పరిస్థితులు

చిల్లకూరు, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త: మండలంలోని మన్నెగుంట వద్ద పరిశ్రమలకు కేటాయించిన భూముల్లో పనులను అడ్డుకున్న గ్రామస్తులు 2008లో కెనాటా పవర్ ప్రాజెక్టుకు 840 ఎకరాల భూ కేటాయించారు. అప్పటి నుంచి ఇప్పటివరకు ఎలాంటి పనులు చేపట్టలేదని అన్నారు. 2021లో కెనాటా నుంచి జిందాల్ పరిశ్రమకు భూముల బదలాయింపు. ప్రస్తుతం పనులు చేపట్టేందుకు జిందాల్ యాజమాన్యం ప్రయత్నం చేసారు. మన్నెగుంట గ్రామస్తులు పరిహారం పనులను అడ్డుకున్నారు. పూర్తి చేయకుండా పనులను చేపట్టవద్దని బయటయింపు. 2008లో ఎకరాకు 1.25 లక్షలు పరిహారం అందజేసారు. ఇప్పుడు ఎనిమిది లక్షలు పరిహారం ఇవ్వాలని గ్రామస్తుల డిమాండ్ చేశారు. చిల్లకూరు మండలం, మన్నెగుంట గ్రామంలో తమ భూములకు పూర్తి నష్ట పరిహారం చెల్లించకుండానే పనులు చేస్తున్న జిందాల్ కంపెనీ వారిని, తమకు న్యాయం చేసి తర్వాతనే పనులు చేయాలనీ గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

## గ్రీవెన్స్‌డేకు పలు అర్జీలు



దొరవారి సత్రం,సెప్టెంబర్ 1 ప్రభాతవార్త: మండల పరిధిలోని తాసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ డే ప్రజా సమస్యలు ప్రతి సోమవారం మండల స్థాయిలో అన్ని శాఖ అధికారులతో ఏర్పాటు చేయాలని అధికారుల ఆదేశించిన డివి సత్రంలో మాత్రం అన్ని శాఖ అధికారులు హాజరైన దాఖలు లేవని పలువురు ఆరోపిస్తున్నారు. సోమవారం జరిగిన గ్రీవెన్స్ డేకు తహశీల్దార్ శైలుకుమారి ఎంపీడీవో గోవర్ధన్ ఏఈ హౌసింగ్ ఏపిఎం ఆర్డబ్ల్యూసీ వ్యవసాయ అధికారి జ్యోతిర్మాయ్ మిగతా శాఖ అధికారులు ఎవరూ కూడా విధులకు హాజరుపాకపోవడం పలుగురు విమర్శిస్తున్నారు.

## బాక్సింగ్ ఛాంపియన్లుగా తిరుచానూరు విద్యార్థినిలు



తిరుచానూరు, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త : తిరుచా నూరు జడ్పిటిసి పాఠశాల విద్యార్థినిలు రాష్ట్రస్థాయి మహిళా బాక్సింగ్ పోటీలలో ద్వితీయ శ్రేణిలో విజేతలుగా నిలిచారు. ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళి సమాచారం మేరకు నేషనల్ స్పోర్ట్స్ డే కాంపిటీషన్ సందర్భంగా విశాఖపట్నంలోని ఆంధ్ర యూనివర్సిటీ కన్వెన్షన్ హాల్లో ఉమెన్స్ బాక్సింగులో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థినిలు ద్వితీయ స్థానంలో విజేతలుగా నిలిచారు. ఇందులో దేవిశ్రీ, సాగరిక, లక్ష్మి, రాజేశ్వరి, జలజాక్షి పోటీలలో పాల్గొని గెలుపొందారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడా శాఖమంత్రి రాంప్రసాద్ రెడ్డి,షాప్ ఛైర్మన్ రవినాయుడు విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో బాక్సింగ్ కోచ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పిడి బి సురేంద్రబాబు, పీడీలు సురేంద్రబాబు, గణేష్, ఉపాధ్యాయులు లీలా ప్రతాప్, వెంకట ముని, కృష్ణమూర్తి, కృష్ణవేణి, కాత్యాయని, తదితరులు పాల్గొన్నారు.

## ఎంజిఎం మాయూర్‌కు డాక్టరేట్ ప్రదానం



శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 1 ప్రభాతవార్త: శ్రీకాళహస్తిలో ఎంజిఎం కార్పొరేట్ ఆసుపత్రి, స్టార్ హోటల్స్ నిర్వహిస్తున్న గుడ్లూరు మయూర్‌కు సోమవారం డాక్టరేట్ లభించింది. బీహార్ రాజధాని పాట్నాలలోని జెనివా వారి భారత్ వర్చువల్ యూనివర్సిటి నుంచి సోమవారం ఆ యూనివర్సిటి చైర్మెన్ డాక్టర్ రాజేష్‌కుమార్‌చే డాక్టరేట్‌ను అందుకున్నారు. శ్రీకాళహస్తిలో విద్యా,వైద్య,వ్యాపార రంగాల్లో తనదైన శైలిలో నిర్వహిస్తున్న యువకుడు గుడ్లూరు మయూర్ తండ్రి గుడ్లూరుమల్లికార్జున్ నాయుడు స్థాపించిన వ్యవస్థలను ఎంతో సమర్థవంతంగా నిర్వహిస్తూ చిన్న వయస్సులో అందరి మన్ననలను అందుకుంటు న్నారు. 2001లో ఎంజిఎం పాఠశాల తరువాత నిరుపేదలకు సైతం కార్పొరేట్ వైద్యాన్ని అందించుటకు ఎంజిఎం హాస్పిటల్‌ను ఏర్పాటు చేసారు. విదేశాల్లో బిఇ,ఎంఎస్,ఎంబిఏ పూర్తి చేసిన గుడ్లూరు మయూర్‌కు ఎన్నో ఉన్నత అవకాశాలున్నా తండ్రి బాటలో తండ్రి స్థాపించిన విద్య, వైద్యాలయాలను సమర్థవంతంగా నడుపుటకు మయూర్ శ్రీకాళహస్తిలోనే స్థిరపడ్డారు. ఇలా సామాజిక సేవలందిస్తున్న గుడ్లూరు మయూర్‌కు యునైటెడ్ నేషన్ జెనివా యూరివర్సిటి నుంచి డాక్టరేట్ ప్రకటించారు.ఈ సందర్భంగా మయూర్‌మాట్లాడుతూ త్వరలోనే తమ ఎంజిఎం జూనియర్ కళాశాలలో ఉన్నత పాఠశాలలో సిబిఇఎస్‌ను, స్థానిక శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి ద్వారా ప్రారంభించనున్నట్లు వివరించారు.కాగా ఎంజిఎంలో విద్యనభ్యసించి విదేశాల్లో స్థిరపడ్డ యువకులు 100 మందిచే ఓ సంస్థను ఏర్పరచి ఎంజిఎం సంస్థలతో అనుబంధం ఉన్న 20వేల కుటుంబాలకు అవసరమైన టెక్నాలజీ ద్వారా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తున్న మయూర్‌కు డాక్టరేట్ రావటంతో పలువురు ప్రముఖులు అభినందించారు.

## ప్రశాంత నిమజ్జనాలకు...సహకరించినందుకు ధన్యవాదాలు



తిరుపతి,సెప్టెంబర్ 1ప్రభాతవార్త: ఐదురోజులపాటు తిరుపతి నగరంలో వివిధ రకాలుగా పూజలందు కున్న వినాయకుని విగ్రహాలను ఆదివారం మధ్యాహ్నం నుండి సోమవారం ఉదయం వరకు జరిగిన విగ్రహాల నిమజ్జనాలకు సహకరించిన ప్రతి ఒక్కరికీ వరసిద్ధివినాయక మహోత్సవ కమిటీ ధన్యవాదాలు తెలిపింది. ముఖ్యంగా నగరపాలకసంస్థ కమిషనర్ మౌర్య, తుడ విసి శుభంబన్సల్, తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు,ఆయా శాఖల అధికారుల సహాయసహకారాలు అద్భుతమన్నారు. నగరంలోని వినాయక విగ్రహాలు ఏర్పాటుచేసినమండపాల నిర్వాహకులు ఆధ్యాత్మికవాతావరణంలో ప్రశాంతంగా వినాయక సాగర్‌కు తరలించి నిమజ్జనాలు చేయించడం గొప్ప విషయమన్నారు. వరసిద్ది వినాయక మహోత్సవ కమిటీ కన్వీనర్ సామంచి శ్రీనివాస్, టిటిడి బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి, కమిటీ సభ్యులు గోపీనాథరెడ్డి, భాస్కర్‌నాయుడు, నవీన్‌కుమార్‌రెడ్డి, ఆర్‌సి మునికృష్ణ, తొండమనాటి సుబ్రమణ్యంరెడ్డి, కొండే చెంగారెడ్డి, సురేశ్‌స్వామి తదితరులు చిన్నపాటి ఇబ్బందులు లేకుండా నిమజ్జనం చేయించేలా చూశారు.

## గణనాధునికి 'శివయ్య' పట్టువస్త్రాలు బహూకరణ



కాణిపాకం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామి దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం తరపున స్వామి, అమ్మవార్లకు పట్టువస్త్రాలను అందజేశారు. ప్రతి ఏటా కాణిపాకం దేవస్థానంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీకాళహస్తి దేవస్థానం తరపున పట్టువస్త్రాలను సమర్పించడం ఆనవాయితీ. ఈమేరకు సోమవారం శ్రీకాళహస్తీ ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి దంపతులు, ఆలయ ఈఓ బాపిరెడ్డి, ఆలయ అధికారులు పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్, ఈఓ కె.పెంచల కిషోర్‌లతో కలసి స్వామి, అమ్మవార్లకు పట్టువస్త్రాలను అందజేశారు. వీరు సోమవారం కాణిపాకం చేరుకుని పట్టువస్త్రాలను సమర్పించారు. వారికి ఆలయ సంప్రదాయం ప్రకారం రాజగోపురం వద్ద ఆలయ అధికారులు, అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పట్టువస్త్రాలను స్వామి,అమ్మవార్లకు అలంకరించి ప్రత్యేకపూజలు నిర్వహించారు. వారికి ఆలయ వేదపండితులు వేదాశీర్వచనం చేసి స్వామివారి తీర్థ, ప్రసాదాలను, శేషవస్త్రాలను, స్వామివారి చిత్రపటాలను అందజేశారు. అలాగే ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి శ్రీకాళహస్తి దేవస్థానం తరపున పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్, ఈఓ కె.పెంచల కిషోర్, ఆలయ అధికారులను సత్కరించి స్వామివారి చిత్రపటాలను, ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో శ్రీకాళహస్తి దేవస్థానం డిప్యూటీ ఈఓ ఎన్ఆర్.కృష్ణారెడ్డి, కాణిపాకం ఆలయ ఏఈఓలు రవీంద్రబాబు, ధనుంజయ, ధనపాల్, సూపరెండెంట్‌లు కోదండపాణి, శ్రీధర్‌బాబు, టెంపుల్ ఇన్స్‌పెక్టర్‌లు బాలాజినాయుడు, చిట్టిబాబు, అర్చకులు,వేదపండితులు పాల్గొన్నారు.

## మా స్నేహం విడదీయరానిది: ఎంఎల్ఏ



శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 1 ప్రభాతవార్త : పట్టణంలోని బేరి వారి మండపం వద్ద ఏర్పాటు చేసిన పార్వతీ పరమేశ్వర వినాయక చవితి సంబరాల్లో భాగంగా సోమవారం నిర్వాహకులు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు,శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మాజీ అధ్యక్షుడు కోలా ఆనంద్ ఏర్పాటు చేసిన హోమాలు, పూజల కార్యక్రమాలకు ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి ముఖ్యఅతిధిగా హాజర య్యారు. వినాయకునికి పూజలు జరిపారు. తరువాత విలేకరుల సమావేశంలో ఎంఎల్ఏ మాట్లాడుతూ ఇక్కడ సుమారు 30 సంవత్సరాల నుంచి కోలా ఆనంద్ లోక కళ్యాణార్థం నిర్వహిస్తున్న ధార్మిక కార్యక్రమాలు అభినందనీయం అన్నారు. తొమ్మిది రోజుల పాటు నిర్వహించటం ఆయన పట్టుదలకు నిదర్శనం అన్నారు. అయితే మా మధ్య కొందరు 'పుల్లలు పెట్టడానికి ప్రయత్నిస్తున్నారని అయితే మా స్నేహం విడదీయరానిదని,గట్టిదని' సుధీర్‌రెడ్డి స్పష్టం చేసారు. ఇక్కడ నిర్వహించే పూజాది కార్యక్రమాలు పార్టీలకు అతీతంగా జరపటం గమనించదగ్గ విషయం అన్నారు. ఇక్కడి కార్యక్రమాలు కూటమి ప్రభుత్వానికి ఏదైనా దిష్టి పట్టి ఉంటే తొలగిపోవాలని ఎంఎల్ఏ సుధీర్‌రెడ్డి వివరించారు. వేలాది మందికి సహపంక్తి భోజనాలు ఎంఎల్ఏసుధీర్‌రెడ్డి, కోలా ఆనంద్, కొట్టేసాయిలు ప్రారంభించారు. ఎంఎల్ఏ స్వతహాగా ప్రజలకు వడ్డించారు. కార్యక్రమాల్లో తెలుగుదేశం నాయకులు జి.విజయకుమార్, చెంచయ్యనాయుడు, మునిరాజానాయుడు, దుర్గా ప్రసాద్, కన్నలి ప్రతాప్,వజ్రం కిషోర్, రవీంద్రబాబు,నెమళ్ళూరుబుజ్జి, కొట్టేసాయి, మునిరాజయాదవ్, వినయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRL.CIVIL JUDGE (SENIOR DIVISION) OF CHITTOOR
E.A.NO.92 OF 2024
O.E.P.NO. 12 of 2023
O.S.NO.147 of 2017

Between:
Smt. M Divya ...Petitioner/ Decree Holder/Plaintiff

And:-
A.B.Subbarama Raju... Respondent/ Judgment Debtor/Defendant

**NOTICE TO RESPONDENT/ JUDGMENT DEBTOR**

A.B.Subbarama Raju,
S/o. A.B.Subbaraju,
Residing at Door No.1-60,
G.D.Nellore Village,post and Mandal, Chittoor District

**Sir,** The Petitioner/ Decree holder filed the above petition for Amendment of the EP schedule. The said Petition is posted to **22-09-2025** for your appearance. You are hereby directed to appear before the above said court on **22-09-2025 at 10.30 a.m.** without fail, failing which the above petition will be decided in your absence.

Sd/- **(P.G.GOPI)**
**Advocate for the Petitioner/ D.Hr**
Place Chittoor Date: 01/09/2025

## దుర్గసముద్రంలో... వినాయక నిమజ్జనంలో ఘర్షణ

**-ఇరు వర్గాల మధ్య ఘర్షణ... పలువురికి గాయాలు**



తిరుపతిరూరల్,సెప్టెంబర్ 1 ప్రభాతవార్త: తిరుపతిరూరల్ మండలం దుర్గసముద్రం గ్రామంలో ఆదివారం రాత్రి జరిగిన వినాయక నిమజ్జన కార్యక్రమంలో గ్రామంలోని యువకులకు, దళిత యువకుల మధ్య ఘర్షణ జరిగినట్లు గ్రామస్తులు తెలిపారు. సోమవారం ఇరువర్గాల పెద్దల సమక్షంలో రాజీ కుదిర్చారు. తిరుపతిలోని కొంతమంది యువకులతో పాటు గ్రామంలోని (హరీష్, జగదీష్, విజయ్, ప్రసాద్, మహేష్, గాజుల రవి) యువకులు సోమ వారం ఉదయం 11:30గంటల ప్రాంతంలో దళిత వాడలో ప్రవేశించి, కొంతమంది దళితులపై భౌతిక దాడులు చేసి గాయ పరచడమే కాకుండా ఇండ్లలోకి ప్రవేశించి వస్తువులను, అడ్డుగా ఉన్న ఆటోను ధ్వంసం చేసినట్లు హరిజనవాడ ప్రజలు తెలిపారు. ఈ దాడిలో ఉప సర్పంచ్ చిరంజీవితో పాటు విజయకుమార్, రాజమోహన్, మహేష్, రాజ్‌కుమార్, హరిష్ తదితరులపై భౌతిక దాడులు చేసి, గాయపరిచారు. సోమవారం రాత్రి నిమజ్జన కార్యక్రమంలో జరిగిన ఘర్షణలో గ్రామంలోని బలిజ యువకులు గణేష్, హరీష్, విజయ్, కార్తీక్, కిరణ్, విష్ణులకు గాయాలైనట్లు తెలిపారు. ప్రస్తుతం గాయపరిచిన ముద్దాయిలు పరారీలో ఉన్నట్లు తిరుపతిరూరల్ సి.ఐ చిన్న గోవింద్ తెలిపారు. గ్రామంలో శాంతిభద్రతల కోసం పికెట్ ఏర్పాటు చేసారు. ఉప సర్పంచ్ చిరంజీవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ప్రపంచ గుర్తింపు పొందిన వ్యక్తి సిఎం : పిఎస్

కుప్పం, సెప్టెంబర్ 1ప్రభాతవార్త: ప్రపంచ గుర్తింపు పొందిన వ్యక్తి సిఎం చంద్రబాబునాయుడు అని ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం పేర్కొన్నారు. సోమవారం స్థానిక తెదేపా కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 1989లో తొలిసారి కుప్పం నుంచి వరుసగా 8సార్లు గెలిచిన సిఎం చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా తొలిసారి బాధ్యతలు చేపట్టి ముప్పై ఏళ్లు కావడం ఆనందంగా ఉందన్నారు. కుప్పాన్ని ప్రపంచపటంలో పెట్టిన సిఎం చంద్రబాబుకు కుప్ప ం ప్రజలు రుణపడి ఉ ంటామన్నారు. అపరభగీరథుడిగా మారి కుప్పానికి కృష్ణా జలాలు తీసుకువచ్చారన్నారు. ముఖ్యమంత్రిగా అటు ఉమ్మడి, ఇటు విభజిత ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర చరిత్రను మార్చారన్నారు.

